# డెంగీ జ్వరం (Dengue Fever)

డెంగీ జ్వరం శరీరాన్ని నిస్తేజ పరుస్తుంది.ఈ వ్యాధి డెంగీ 1,2,3,4 అనే వైరస్ జాతులవల్ల వస్తుంది. ఇది వైద్య రీత్యా రెండు రకాలు.

1. సాధారణ డెంగీ జ్వరం

2. రక్త స్రావక డెంగీ (Dengue Haemorrhagic Fever DHR) . ఇది చిన్న పిల్లలలో వస్తుంది.

వ్యాప్తి: డెంగీ జబ్బున్న రోగిని కుట్టిన టైగర్ దోమ(Aedes Aegypti) ఇంకొకరిని కుట్టినప్పుడు వారికి సోకుతుంది. దోమ కాటు తర్వాత 2 నుండి 7 రోజులలోపల వ్యాధి లక్షణాలు కనబడతాయి.

ఈ దోమలు మంచి నీళ్ళలో పెరుగుతాయి. ఈదోమ సాధారణ దోమకన్నా పెద్దదిగా వుండి - నల్లని రెక్కలపై తెల్లని చుక్కలుంటాయి.

ఇది ఉదయం, సాయంత్రం వేళలలో గుడ్డలతో కప్పని కాళ్లూ, చేతులను కుడుతుంది. యూనిఫాంలో ఉండే స్కూల్ పిల్లలూ, ఆఫీసుల్లో పనిచేసే వాళ్ళూ దీని బారిన పడవచ్చు.

**వ్యాధి లక్షణాలు** : సాధారణ వైరస్ వ్యాధి అయిన 'ఫ్లూ' కుండే లక్షణలు వైరస్ వల్ల వచ్చే డేంగీలో కూడా వుంటాయి.

1.ఉన్నట్టుండి తీవ్రజ్వరం (Sudden High fever)

2. కక్టికలక (Conjunctivitis)

3.ముక్కు దిబ్బడ, కారటం (Coryza)

4. తలనొప్పి.

డెంగీ వ్యాధి ప్రత్యేక లక్షణాలు:

1.జ్వరంతోపాటే తలపగిలి పోయేంత తలనొప్పి(Head-splitting). తల తిప్పితే నొప్పి ఎక్కువవుతుంది.

2.కనుగుడ్డు కింద నొప్పి(Retro orbital) ; కళ్ళు తిప్పితే నొప్పి తీవ్రం అవుతుంది.

3.కాంతిని చూడలేక పోవతం (Photo phobia)

4. నడుము కాళ్ళు నొప్పి.

జ్వరం మూడూ, నాలుగు రోజులుండి చికిత్సలేకున్నా దానంతటదే తగ్గుతుంది. మరలా 3,4 రోజుల్లో జ్వరం తిరిగి వస్తుంది- గుర్రపు జీనువలే. జ్వరం 5,6 రోజులుండవచ్చు. అప్పుడు ఎక్కువ మందిలో అతి నీరసం, ఆకలి మందగించతం, తాత్కాలికంగా నాలుక రుచి కోల్పోవతం, నిద్రరాకపోవతం ఉంతుంది. చర్మం మీద ఎర్రని దద్దుర్లు రావచ్చు

అంగిలి వెనక భాగాన (Posterior  half of soft palate) పొక్కులు (viscicles) రావచ్చు. వీటికి తోడు దప్పిక, ఒళ్ళు చల్లబడటం ఉంటే -  వ్యాధి తీవ్రంగా ఉన్నట్లు సూచన.

## 4. రక్త స్రావపు డెంగీ లక్షణాలు-

1.చర్మం మీద ఎర్రని దద్దుర్లు ఉండి, వాటిపై అదిమితే తగ్గిపోయి మరలా కంపిస్తాయి. జిల ఉండవచ్చు

2.పంటి చిగుళ్ళనుండీ, ముక్కు నుండీ రక్తం కారడం, గల్లలో రక్తపు గీర (Blood stained sputum) ఉండడం

3. కడుపులో నొప్పి ఉండి పేగుల్లో రక్తస్రావం జరిగి నల్లని తారులాగా (Malaena) దొడ్డికి రావచ్చు.

నిర్ధారణ

1. డెంగీ పరీక్ష-  దీనిలో ఒకటికన్నా ఎక్కువ పాజిటివ్ రావచ్చు. ఎక్కువ జాతులకు పాజిటివ్ వస్తే వ్యాధి తీవ్రంగా ఉండవచ్చు.

2.ప్లేట్ లెట్ కౌంట్ -  ప్లేట్ లెట్ లు రక్తం గడ్డ కట్టతమ్ముఌ ప్రముఖ పాత్ర పోషిస్తాయి. సాధారణంగా అవి ఒకటిన్నర నుండీ నాలుగు లక్షలు ఉంటాయి. ఇవి లక్షలోపు ఉంటే, అప్రమత్తమై వైద్యుని సంప్రదించి ప్రమదాన్ని నివారించుకొవచ్చు. ప్లేట్ లెత్ సంఖ్య 50 వేలు లోపు ఉంటే ప్లేట్ లెట్స్ ఎక్కించవలసి రావచ్చు. మెడికల్ సెంటర్ లో చేరాలి.

**వైద్యం** - సాధారణంగా ఫ్లూ వచ్చినప్పుడు తీసుకునే విధంగా లక్షణాలను బట్టి

1. జ్వరం ఉంటే చల్లటి తడి గుడ్డ కప్పడం , పారాసెటిమాల్ బిళ్ళలు, లేక అదే సూదిమందు ఇవ్వడం

2.వ్యాధి నిరోధక శక్తిని పెంచే విధంగా తగిన విశ్రాంతి, పౌష్టికాహారం, విటమిన్ బిళ్ళలు, తగినంత నీరూ ఇవ్వాలి.

రక్తం కనిపిస్తే మాత్రం వైద్యుల సలహా మేరకు వారి పర్యవేక్షనలో వైద్యం తీసుకోవాలి.

నొప్పులకు వాడే డైక్లో ఫెనాక్, ఆక్సిఫిన్ బుటజోన్ వగైరా వాడితే అతి ప్రమాదం

## నివారణోపాయములు-

1. దోమల నివారణ -  నియంత్రణ :-  టైగర్ దోమ 120 గజాలకు మించి ప్రయాణం చెయ్యలేదు. ఇది మంచి నీటిలో మాత్రమే పెరుగుతుంది. కాబట్టి ఇంట్లోనూ, ఇంటి పరిసరాల్లోనూ నీరు నిల్వ ఉండకుండాచూడాలి. గడ్డి పిచ్చి మొక్కలు లేకుండా

చెయ్యాలి. కాళీ సీసాలు పూలమొక్కల మొదళ్ళలో నీరు నిలవడం, నీళ్ళ టాంకు పైనా, సెప్టిక్ తంఖ్ గొట్టానికీ మూతలుండేటట్లు చూడాలి. కాళి టైర్లూ, తాగేసిన కొబ్బరి బోండాలూ,వగైరా లేకుండా చూడాలి.

2. దోమ తెరలు- వీలైతే మెడికేటెడ్- పెరిత్రాయిడ్ పురుగుమందులో ముంచిన రకం వాడడం, దోమలను పారదోలే ఆల్ ఔట్ లాంటివి పెట్టడం. మురుగు కాలవలో మందు చల్లడం వగైరా

3.వానాకాలం- ఆతర్వాత ఈ వ్యాధి వ్యాప్తి ఎక్కువవుతుంది. కాబట్టి ఇళ్ళలో పరిసరాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

4. ఇళ్ళలో చల్లగా ఉండి వెలుతురు తక్కువ ఉండే ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. అలాటి ప్రదేశాలు దోమల వృద్ధికీ వ్యాప్తికీ అనుకూలం.

సంక్షిప్తంగా-

1.డెంగీ కూడా వైరస్ వల్ల వచ్చే ఫ్లూ లాంటి వ్యాధే. సాధారణ వైద్యం, పౌష్టికాహారం, తగినంత విశ్రాంతీ చాలు.

2. జ్వరం తగ్గిన తరువాత మరలా జ్వరం వచ్చినా - లేదా మొదటినుంచే తల పగిలిపోయేంత తలనొప్పి, కనుగుడ్ల కింద నొప్పి, కళ్ళూ తిప్పితే నొప్పి అధికంగా ఉంటే మాత్రం - డెగీ టెస్ట్ ప్లేట్ లెట్ కౌంత్ పరిక్షలు చేయించుకోవాలి.రిపోర్తులను బట్టి వైద్యుల సలహా- పర్యవేక్షణలో వైద్యం అవసరం.

3. ఇంటి పరిసరాల్లో దోమల వృద్ధికి దోహదపడే పరిస్తితులు లేకుండా చూచు కోవడం, దొమతెరలు వాడడం, దోమలను పారదోలే లిక్విడ్ లేదా పూతమందు వాడడం చేయాలి.